ప్రచురణార్థమైన

**భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము**

**క్రిమినల్ అప్పీల్ అధికారపరిధి**

**క్రిమినల్ అప్పీల్ నెం. 1711/2011**

**అవతార్ సింగ్ మరియు మరొకరు. ... అప్పీలుదారు (లు)**

**వర్సెస్**

**పంజాబ్ రాష్ట్రం ...ప్రతివాదులు (లు)**

**తీర్పు**

**రాజేష్ బిందాల్, న్యాయమూర్తి**

1. క్రిమినల్ అప్పీల్ నెం. 562-ఎస్. బి/1997 లో 2010,జనవరి 15,న పంజాబ్& హర్యానా హైకోర్టు తీర్పు ఈ అప్పీలులో సవాలు చేయబడింది.

2. నిత్యావసర వస్తువుల చట్టము, 1955 లోని సెక్షన్ 7 కింద (ఇకపై దీనిని 'చట్టము' గా సూచిస్తారు). తమను దొషులుగా నిర్ధారించడం పట్ల అప్పీలుదారులు వ్యధ చెందినారు.

3. ట్రయల్ కోర్టు 1997 జూలై 8 నాటి తీర్పు మరియు ఉత్తర్వులలో అప్పీలుదారులను దోషిగా నిర్ధారించి, ఒక్కొక్కరికి 500 రూపాయల జరిమానాతో పాటు ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు.

4. రికార్డులో అందుబాటులో ఉన్న వాస్తవాలు ఏమిటంటే, 26.02.1995, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ తో పాటు ఇతర పోలీసు అధికారులు ఫగ్వారాలోని బస్ స్టాప్ వద్ద ఉన్నారు.అప్పీలుదారులు అక్రమంగా గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తున్నట్లు వారికి రహస్య సమాచారం అందింది. సూచించిన ధర రూ. 102/(రూ. నూట రెండు మాత్రమే) కు బదులుగా రూ.250/(రూ. రెండు వందల యాభై మాత్రమే)వీరు వసూలు చేస్తున్నారు.వారి ట్రక్కు నెం. HR05A4918, చావ్లా ఆటో వర్క్ షాప్ ముందు నిలిపి ఉంచ బడింది. సమాచారం నమ్మదగినదని తెలుసుకుని, ఎఫ్ఐఆర్ నమోదు చేసి, పోలీసు అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి నిందితుడిని అరెస్టు చేశారు. వారిని అదుపులోకి తీసుకున్నారు.

5. విచారణ న్యాయస్థానం ముందు సమర్పించిన సాక్ష్యములో, స్వతంత్ర సాక్షులు లేదా అక్రమ సిలిండర్ల కొనుగోలుదారులు ఎవరూ ప్రాసిక్యూషన్ కేసుకు మద్దతు ఇవ్వలేదు. ఇద్దరు అధికారిక సాక్షులు మాత్రమే ప్రాసిక్యూషన్ కు అనుకూలంగా సాక్ష్యమిచ్చారు.

6. నిరూపించగలిగిన ఏకైక ఆరోపణ ఏమిటంటే, అనధికారికంగా గ్యాస్ సిలిండర్లను కలిగి ఉండటం ఆధారంగా ట్రయల్ కోర్టు అప్పీలుదారులను దోషిగా నిర్ధారించి జైలుకు పంపిస్తూ ఉత్తర్వులను ఆదేశించింది.

7. ట్రయల్ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు అప్పీలులో సమర్థించిందది.

8. న్యాయవాది లేవనెత్తిన ఏకైక వాదన ఏమిటంటే , ప్రవేశం మరియు జప్తు కొరకు , ద్రవరూప (లిక్విఫైడ్) పెట్రోలియం గ్యాస్ సరఫరా మరియు పంపిణీ క్రమబద్దీకరణ (రెగ్యులేషన్ ఆఫ్ సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్) ఉత్తర్వు, 1988, 08.03.1988 (ఇకపై 'ఆర్డర్' గా సూచిస్తారు) యొక్క క్లాజ్ 7 కింద అధికారాలను వినియోగించుకోవాలి. ఈ ఉత్తర్వును ఉల్లంఘిస్తూ ఏదైనా నౌక లేదా వాహనాన్ని ఉపయోగి స్తూ లేదా ఉపయోగించబడుతుందని లేదా ఉపయోగించనున్నారని విశ్వసించినప్పుడు ఆపడానికి మరియు శోధించడానికి కొంతమంది వ్యక్తులకు ఆర్డర్లోని 7వ క్లాజ్ అధికారం ఇస్తుంది.

9. ఉత్తర్వులోని 3వ నిబంధన అనధికారికంగా గ్యాస్ సిలిండర్ల స్వాధీనం కలిగియుండటాన్ని నియంత్రిస్తుంది. క్లాజ్ 7 ప్రకారం, ఒక అధికారి లేదా ప్రభుత్వ ఆహార మరియు పౌర సరఫరా విభాగం, అటువంటి ప్రభుత్వం ద్వారా అధికారం పొంది మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా నోటిఫై చేయబడిన ఇన్స్పెక్టర్ ర్యాంక్ కంటే తక్కువ కాని లేదా ఒక చమురు కంపెనీ అమ్మకపు అధికారి,

లేదా కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అధికారం పొంది మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా నోటిఫై చేయబడిన వ్యక్తి, ఈ ఉత్తర్వు లేదా దాని కింద చేసిన ఏదైనా ఉత్తర్వు పాటించబడిందని సంతృప్తి చెందుటకు , ఉత్తర్వుల యొక్క నిబంధనలకు అనుగుణంగా చూడటానికి, అటువంటి చర్య /జప్తును నిర్వహించడానికి అధికారం కలిగి ఉన్నారు.

10. చేతిలో ఉన్న కేసులో, ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం అధికారం లేని పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ చర్య తీసుకున్నారు.అందువల్ల, ప్రాసిక్యూషన్ యొక్క మొత్తం కేసు పడిపోతుంది.పైన పేర్కొన్న వాదనను ట్రయల్ కోర్టు లేదా హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

11. మరోవైపు, అప్పీలుదారులు అనధికారికంగా గ్యాస్ సిలిండర్లు కలిగి ఉన్నట్లు కనుగొనబడిందని రాష్ట్రం తరపు న్యాయవాది సమర్పించారు. వారికి సరైన శిక్ష విధించబడింది. కేవలం కొన్ని సాంకేతిక లోపాల వల్ల, వారిని దండుగా లేకుండా వెళ్ళడానికి అనుమతించకూడదు. ఆ సమయంలో, గ్యాస్ సిలిండర్ల భారీ కొరత ఉంది మరియు వాటి బ్లాక్ మార్కెటింగ్ మరియు అనధికారికంగా కలిగియుండటాన్ని తనిఖీ చేయడానికి ఆర్డర్ జారీ చేయబడింది.

12. పార్టీల తరపు న్యాయవాదుల వాదనలను విన్నాము మరియు సంబంధిత సూచించిన రికార్డు పరిశీలించాము.

13. ఈ కేసులో పైన గమనించిన వాస్తవాలలో వివాదం లేదు , అప్పీలుదారులను విచారించడానికి ఆధారమైన సిలిండర్ను స్వాధీనం చేసుకున్న వ్యక్తి యొక్క అధికారం గురించి మాత్రమే వాదన లేవనెత్తబడింది, అందుకు , అధికారం ఉన్న అధికారులను నిర్దేశించే ఉత్తర్వులలో 7 వ క్లాజు ఈ క్రింద పునరుక్తి చేయబడింది.

"7. ప్రవేశం, శోధన మరియు స్వాధీనం చేసుకునే అధికారం;-

(1) ఒక అధికారి లేదా ప్రభుత్వ ఆహార మరియు పౌర సరఫరా విభాగం, అటువంటి ప్రభుత్వం ద్వారా అధికారం పొంది మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా నోటిఫై చేయబడిన ఇన్స్పెక్టర్ హోదాకు తక్కువ కాని అధికారి లేదా చమురు కంపెనీ యొక్క అమ్మకపు అధికారి హోదాకు తక్కువ కాని అధికారి లేదా కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అధికారం పొంది మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా నోటిఫై చేయబడిన వ్యక్తి, ఈ ఉత్తర్వు యొక్క నిబంధనలుకు అనుగుణంగా ఉండేలా చూసుకునే ఉద్దేశ్యంతో, ఈ ఉత్తర్వు లేదా దాని కింద చేసిన ఏదైనా ఉత్తర్వు పాటించబడిందని తాను సంతృప్తిపడే ఉద్దేశ్యంతోః

(ఎ) ఏ దైనా ఓడ లేదా వాహనానం ఈ ఉత్తర్వును ఉల్లంఘిస్తూ ఉపయోగించబడింది లేదా చేయబడుతోంది లేదా చేయబోతోంది అని ఆ అధికారికి నమ్మదగిన కారణం ఉన్నప్పుడు ;

(బి) అవసరమైన సహాయం లేదా సహాయముతో ఏదైనా ప్రదేశంలోకి ప్రవేశించవచ్చు లేదా వెతకవచ్చా;

(సి) సిలిండర్లు, సిలిండర్ కవాటాలు మరియు ప్రెషర్ రెగ్యులేటర్లలో ఏదైనా ద్రవీకృత పెట్రోలియం వాయువు నిల్వ యొక్క మొత్తం పరిమాణాన్ని, వాహనాలు, ఓడలు లేదా అటువంటి నిల్వను తీసుకెళ్లడానికి ఉపయోగించే ఇతర రవాణాలతో పాటు, ఈ ఉత్తర్వులోని ఏదైనా నిబంధన అటువంటి నిల్వకు సంబంధించి ఉల్లంఘించబడిందని లేదా జరగబోతోందని అనుమానించడానికి కారణం ఉంటే, అవసరమైన సహాయం లేదా సహాయముతో స్వాధీనం చేసుకుని తొలగించవచ్చు మరియు అలా స్వాధీనం చేసుకున్న సిలిండర్, సిలిండర్లు, గ్యాస్ సిలిండర్ కవాటాలు, ప్రెషర్ రెగ్యులేటర్లు, వాహనాలు, లేదా ఇతర రవాణాలలో ద్రవీకృత పెట్రోలియం వాయువు నిల్వలను అత్యవసర సరుకుల చట్టము 1955(1955 లో 10 వది) లోని సెక్షన్ల క్రింది నిబంధనల ప్రకారం పరిధి కలిగిన కలెక్టర్ ముందుంచడానికి మరియు అలా ఉంచడం జరుగుతూ ఉండగా జాగ్రత్తగా భాద్రపరచడానికి అవసరమైన అన్నీ చర్యలను తీసుకోవడానికి లేదా తీసుకొనే అధికారం ఇవ్వవచ్చు.

14. పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ చర్యలు తీసుకోవచ్చు అని సూచించదు నిర్దిష్ట అధికారులతో పాటు, కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అధికారం పొందిన వ్యక్తులు ఈ ఉత్తర్వు కింద చర్యలు తీసుకోవచ్చని పైన పేర్కొన్న నిబంధన నిస్సందేహంగా తెలుపుతుంది. అయితే, పైన పేర్కొన్న ఉత్తర్వు ప్రకారం చర్య తీసుకోవడానికి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్కు అధికారం ఉందనే వాదనకు మద్దతుగా ఏమీ నమోదు చేయబడలేదు.

15. ఒక దానిని , ఒక విధముగా చేయమని అధికారం ఇచ్చినప్పుడు , దానిని అదే విధముగా చేయాలి లేదా అస్సలు చేయకూడదు అన్నది స్థిర పడిన శాసనము . ఇతర పద్ధతులు తప్పనిసరిగా నిషేధించబడ్డాయి. ధరణి షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు (2019) 5 SCC 480 లో ప్రస్తావించవచ్చు.

16. ఆ  ఆదేశం ప్రకారం చర్య తీసుకోవడానికి సబ్ ఇన్స్పెక్టర్ కు అధికారము మరియు శక్తి లేనప్పుడు, అతను ప్రారంభించిన కార్యకలాపాలు పూర్తిగా అనధికారికంగా ఉంటాయి మరియు కొట్టి చేయబడాలి.

17. పైన పేర్కొన్న కారణాల వల్ల, అప్పీలు అనుమతించబడినది. క్రిమినల్ అప్పీల్ నెం. 562ఎస్బి లో పంజాబ్ & హర్యానా హైకోర్టు జనవరి 15, 2010న ఇచ్చిన తీర్పు మరియు ట్రయల్ కోర్టు జారీ చేసిన 08.07.1997 నాటి ఉత్తర్వులను త్రోసి పెట్టాము. పర్యవసానంగా, చట్టములోని సెక్షన్ 7 కింద అప్పీలుదారుల నేరారోపణ మరియు శిక్షను కొట్టివేసినారు.జామీను పత్రం విడుదల చేయబడ్డది.

**......న్యాయమూర్తి.**

**[అభయ్ ఎస్. ఓకా]**

**---.న్యాయమూర్తి .**

**[రాజేష్ బిందాల్]**

**న్యూ ఢిల్లీ**

**23.03.2023.**